హర్షిత్ ఇనిస్టిట్యూట్
చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

# INDIAN GEOGRAPHY

## భారతదేశము - నేలలు

1) 'పీట్' రకానికి చెందిన నేలలు ఏ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి?
1) కాశ్మీర్‌లోయ ప్రాంతం 2) మధ్యప్రదేశ్
3) నంగప్రభాత్ 4) నందాదేవి

2) ఈ క్రింది వాటిలో ఏ నేలలు ఇనుప ధాతువును అధికంగా కలిగి ఉంటాయి?
1) నల్లరేగడి నేలలు 2) ఒండ్రునేలలు
3) లాటరైట్ నేలలు 4) ఏవీకాదు

3) ఈ క్రింది ఏ నేలలకి రసాయన ఎరువుల అవసరం చాలా తక్కువ ఉంటుంది?
1) ఒండ్రునేలలు 2) ఎర్రనేలలు
3) పీట్ నేలలు 4) లాటరైట్ నేలలు

4) ఈ క్రింది నేలలలో ఏ రకమైన నేలలకి తక్కువ సేద్యం అవసర మవుతుంది?
1) ఎర్రనేలలు 2) నల్లరేగడి నేలలు
3) ఒండ్రునేలలు 4) లాటరైట్ నేలలు

5) ఈ క్రింది వాటిలో ఒండ్రు నేల లక్షణం కానిది ఏది?
1) అధిక నత్రజని శాతం 2) హ్యూమస్ తక్కువగా ఉండడం
3) అధిక సారవంతమైనది
4) దున్నటానికి తేలికైనది

6) సుందర్‌బన్ డెల్టా ప్రాంతంలో అధికంగా ఏ నేలలు విస్తరించి ఉన్నాయి?
1) ఎర్రనేలలు 2) లాటరైట్ నేలలు
3) నల్లరేగడి నేలలు 4) ఒండ్రునేలలు

7) పర్వత నేలలు అధికంగా కలిగి ఉండేది?
1) హ్యూమస్ 2) క్లే
3) వృద్ధిపరచని పదార్థం
4) ఇనుము మరియు అల్యూమినియమ్ ల లవణాలు

8) ఈ క్రింది ఏ నేలలు నీటిని అధికంగా నిలువ ఉంచుకొనే సామర్థ్యం కలిగి ఉంటాయి?
1) నల్లరేగడి నేలలు 2) ఎర్రనేలలు
3) ఒండ్రునేలలు 4) లాటరైట్ నేలలు

9) ఈ క్రింది ఏ రాష్ట్రంలో ఒండ్రు నేలలు అత్యల్ప స్థాయిలో విస్తరించి ఉన్నాయి?
1) తమిళనాడు 2) హర్యానా
3) మధ్యప్రదేశ్ 4) పశ్చిమబెంగాల్

10) క్రింది వాటిని పరిశీలింపుము.
ప్రతిపాదన (A): నల్లరేగడి నేలలు ప్రతిపంటకు అనుకూలమైనవి.
కారణము (R): నల్లరేగడినేలలకు నీటిని నిలువచేసుకొనే సామర్థ్యము ఎక్కువగా ఉన్నందున, నీటిపారుదల సౌకర్యాలు లేని వ్యవసాయ సాగువిధానాలకు ఇవి అనుకూలమైనవి.
1. (A) మరియు (R) నిజమైనవి, (A) కి (R) సరియైన వివరణ.
2. (A) మరియు (R) నిజమైనవి, కాని (A) కి (R) సరియైన వివరణ కాదు.
3. (A) నిజమైనది (R) నిజమైనది కాదు.
4. (A) నిజమైనది కాదు (R) నిజమైనది.

11) దేశంలో అవనాళికా క్రమక్షయము ఎక్కువగా గల ప్రాంతాలు?
1) యమునానదీలోయ ప్రాంతం
2) చంబల్ నదీలోయ ప్రాంతం
3) నర్మదా నదీలోయ ప్రాంతం
4) 1 మరియు 2

12) మృత్తికా క్రమక్షయానికి సంబంధించి క్రింది ప్రవచనాలను పరిశీలింపుము?
1) గల్లీప్లగ్గింగ్ అనగా సాగుభూముల్లో అడ్డముగా ఏర్పడిన భూమి కోతను నియంత్రించడం.
2) కాంటూర్ ప్లవ్వింగ్ అనగా భూమి వాలుకు అడ్డంగా కాంటూర్ లను అనుసరించి పొలాన్ని దున్నడం.
3) పర్వతవాలుల్లో సోపాన వ్యవసాయానికి బదులు పోడో వ్యవసాయాన్ని అనుసరించాలి.
4) మృత్తికా క్రమక్షయ నియంత్రణకు పంటమార్పిడి విధానాన్ని అనుసరించాలి.
- పైన తెలిపిన వాటిలో తప్పుగా పేర్కొన్న వాటిని గుర్తించుము.
ఎ) 1 మరియు 3 బి) 2 మరియు 3
సి) 2 మరియు 4 డి) 1 మరియు 4

13) ఎడారినేలలకు సంబంధించి క్రింద తెలపిన ప్రవచనాలను పరిశీలింపుము?
1) నీటిని నిలువచేసుకునే సామర్థ్యము ఎక్కువగా ఉంటుంది.
2) హ్యూమస్ పదార్థము అతి తక్కువగా ఉంటుంది.
3) నీటిపారుదల సౌకర్యాలు కల్పించుకోగలిగితే గోధుమ, బార్లీ పంటలకు అనుకూలమైనవి.
4) దేశ భూభాగంలో 1.29% కలిగి ఉన్నాయి.
-పైన తెలిపిన వాటిలో నిజమైన వాటిని పేర్కొనుము
ఎ) 1 మరియు 3 బి) 2 మరియు 3
సి) 2 మరియు 4 డి) 3 మరియు 4

14) నల్లరేగడి నేలలకుసంబంధించి క్రింది ప్రవచనాలను పరిశీలింపుము?
1) నీటిని నిలువచేసుకొనే సామర్థ్యము ఎక్కువగా ఉంటుంది.
2) ఈ నేలలకు నల్లటిరంగు చేకూరడానికి కారణం అందులో కరిగి వున్న ఐరన్ మరియు అల్యూమినియం ఆక్సైడులు.
3) ప్రతిపంటకు అనుకూలమైనవి.
4) ప్రయరీ ప్రాంతాలలోని పోడ్జోల్సు నేలలను పోలి ఉంటాయి.

-పైన తెలిపిన వాటిలో తప్పుగా పేర్కొన్న వాటిని పేర్కొనుము.
ఎ) 1 మరియు 3 బి) 2 మరియు 3
సి) 2 మరియు 4 డి) 3 మరియు 4

15) లేటరైట్ నేలలకు సంబంధించి క్రింది ప్రవచనాలను పరిశీలింపుము?
1) ఇవి ఎర్రగా ఉండటానికి కారణం అందులో కరిగి ఉన్న ఐరన్ మరియు అల్యూమినియం ఆక్సైడులు.
2) తోటపంటలకు అనుకూలమైనవి.
3) లీచింగ్ ప్రక్రియ వల్ల ఏర్పడుతాయి.
4) బాక్సైట్ ఖనిజము ఎక్కువగా ఉంటుంది.
-పైన తెలిపిన వాటిలో నిజమైన వాటిని పేర్కొనుము
ఎ) 1, 2 మరియు 3 బి) 2, 3 మరియు 4
సి) 2 మరియు 4 డి) 1, 2, 3 మరియు 4

16) నేలల పుట్టుక, వర్ణన, వాటి భౌతిక రసాయనిక లక్షణాలను గురించి అధ్యయనం చేసే శాస్త్ర విభాగం?
1) ఎడఫాలజీ 2) లిథాలజీ
3) పెడాలజీ 4) జియాలజీ

17) ఒండ్రుమట్టి నేలలు తక్కువగా ఉన్న రాష్ట్రం?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) కర్ణాటక 4) పశ్చిమబెంగాల్

18) ఖాదర్ నేలలు ఏ ప్రాంతాల్లో ఉంటాయి?
1) గిరిపద మైదానాలు 2) వరద మైదానాలు
3) డెల్టా మైదానాలు 4) పర్వత వాలులు

19) భంగర్ అంటే?
1) కొత్త ఒండ్రుమట్టి నేల 2) పాత ఒండ్రుమట్టి నేల
3) టెరాయ్ నేల 4) పీడ్ మౌంట్ నేల

20) తడిగా ఉన్నప్పుడు ఉబి, పొడిగా ఉన్నప్పుడు బీటలు పారే నేల?
1) ఒండ్రునేల 2) ఎర్రనేల
3) నల్లరేగడి నేల 4) లేటరైట్ నేల

21) బసాల్ట్ శిలల శైథిల్యం వల్ల ఏర్పడే నేలలు?
1) ఒండ్రు 2) నల్లరేగడి
3) ఎర్ర 4) లేటరైట్

22) నీటిపారుదల తక్కువగా అవసరమయ్యే నేలలు?
1) ఒండ్రుమట్టి 2) నల్లరేగడి
3) ఎర్ర 4) లేటరైట్

23) భారతదేశంలో నల్లరేగడి నేలలు ఏ వర్గానికి చెందుతాయి?
1) పోడ్జెల్స్ 2) టెర్రరోసా
3) లేటరైటిక్ 4) చెర్నోజమ్

24) ఎర్ర నేలలకు ఎరుపురంగు రావడానికి కారణం?
1) పాస్ఫరస్ 2) హ్యూమస్
3) నత్రజని 4) ఇనుము

25) లేటరైట్ నేలలు ఏర్పడడానికి కారణమైన భూస్వరూప ప్రక్రియ?
1) కాల్సిఫికేషన్ 2) లీచింగ్
3) లోయస్ నిక్షేపణ 4) ఒండలి నిక్షేపణ

26) లవణీయ నేలలు (క్షారనేలలు) ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి?
1) జమ్మూ కాశ్మీర్ 2) పంజాబ్
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్

27) కాఫీ, తేయాకు తోటలకు అనువైన నేలలు?
1) ఎర్ర నేలలు 2) డెల్టానేలలు
3) పర్వత నేలలు 4) నల్లరేగడి నేలలు

28) పీటి నేలలు అధికంగా ఉన్న రాష్ట్రం?
1) కేరళ 2) గుజరాత్
3) తమిళనాడు 4) ఉత్తరాఖండ్

29) రెగర్ నేలలు అని వేటిని పిలుస్తారు?
1) ఒండ్రునేలలు 2) నల్లరేగడి నేలలు
3) ఎర్ర నేలలు 4) లేటరైట్ నేలలు

30) పవనాల వల్ల మృత్తికా క్రమక్షయం అధికంగా గల రాష్ట్రం?
1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
3) పంజాబ్ 4) రాజస్థాన్

31) మృత్తికా క్రమక్షయం అధికంగా ఉన్న తీర ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

32) పర్వత ప్రాంతపు నేలలు ఏ వర్గానికి చెందుతాయి?
1) చెర్నోజమ్స్ 2) టెర్రరోసా
3) పోడ్జోల్స్ 4) లోయస్

33) అధిక వర్షపాతం కలిగి తేమ, పొడి పరిస్థితుల్లో ఏర్పడే నేలలు?
1) ఒండ్రు 2) నల్లరేగడి
3) ఎర్ర 4) లేటరైట్

34) దేశంలో కందర భూములు ఎక్కడ ఉన్నాయి?
1) ఉత్తరప్రదేశ్‌లోని యమునా నదీ లోయ ప్రాంతంలో
2) మధ్యప్రదేశ్‌లోని చంబల్ నదీలోయ ప్రాంతంలో
3) గుజరాత్‌లోని మహి నదీలోయ ప్రాంతంలో
4) పైవన్నీ

35) పర్వత ప్రాంతాల్లో మృత్తికా క్రమక్షయానికి కారణం?
1) పశువులమేత 2) అటవీ నిర్మూలన
3) పోడు వ్యవసాయం 4) పైవన్నీ

36) ఈ క్రింది నేలలో నిస్సారమైనది?
1) నల్లనేల 2) ఒండ్రుమట్టి నేల
3) లేటరైట్ నేల 4) ఎఱ్ఱనేల

37) భారతదేశంలో లేటరైట్ మృత్తికలు ఏ ప్రాంతలో లభ్యమవుతాయి?
1) గంగా మైదానం 2) పశ్చిమ కనుమలు
3) పంజాబ్ మైదానం 4) మాల్వా పీఠభూమి

38) దక్కన్ పీఠభూమి ప్రాంతంలో లభ్యమయ్యే ముఖ్యామైన మృత్తికా రకాలు?
1) బంకమట్టి నేలలు 2) లేటరైట్ నేలలు
3) ఎర్ర నేలలు 4) నల్లనేలలు

39) మృత్తిక / నేల నందలి పొరలను ఏమంటారు?
1) హార్ట్‌ప్యాన్స్ 2) ప్రొఫైల్
3) పెడకల్స్ 4) హొరైజన్స్

40) పీటి రేగడి భూమి ఉన్న ప్రదేశము?
1) కాశ్మీర్ లోయ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తరాంచల్/ఉత్తరాఖండ్
4) రాజస్థాన్

41) అత్యంత సారవంతమైన మృత్తికలు?
1) ఎర్ర మృత్తికలు 2) నల్లరేగడి
3) ఒండ్రు 4) లాటరైట్

42) కేరళలోని 'అలెప్పీ' ప్రాంతం ఏ నేలలకు ప్రసిద్ధి?
1) ఒండ్రు 2) నల్లరేగడి
3) పర్వతీయ 4) పీరీ

43) భారతదేశంలో అత్యధికంగా జరిగే క్రమక్షయం?
1) రైపేరియన్ 2) వంక
3) అవనాళిక 4) పట

44) భూసంపాతాలు, హిమసంపాతాలు జరగటం మూలంగా జరిగే క్రమక్షయం?
1) పర్వతవాలు 2) తరంగ
3) పట 4) వంక

45) ఎడారి నేలలు పరిశోధనా ప్రాంతం ఎక్కడ కలదు?
1) బళ్ళారి 2) చండీఘడ్
3) జోధ్‌పూర్ 4) కోటా

46) రాణా ఆఫ్ కచ్‌లో జరిగే క్రమక్షయం ఏ రకానికి చెందినది?
1) పర్వతవాలు 2) రైపేరియర్
3) తరంగ 4) పైవన్నీ

47) 'జిప్సం' లాంటి ఖనిజాన్ని ఉపయోగించినట్లయితే ఏ నేలలో వరి, గోధుమ లాంటి పంటలను పండించవచ్చు?
1) పీఠి 2) అటవీ
3) ఎడారి 4) క్షార

48) జేగురు మృత్తికలలో అధికంగా విస్తరించిన ఖనిజాలు?
1) ఫెర్రస్ ఆక్సైడ్ 2) కార్బోనేట్స్
3) ఐరన్, మెగ్నీషియం 4) బాక్సైట్

49) అధిక ఉష్ణోగ్రత, అధిక వర్షపాతం సంభవించడం మూలంగా ఏర్పడే నేలలు?
1) జేగురు 2) ఎర్ర
3) నల్లరేగడి 4) ఒండ్రు

50) ఎర్రనేలలు ప్రత్యేకత?
1) తమని తాము దున్నుకునే నేలలు
2) గాలి పారాడేటట్లు ఉంటాయి.
3) క్షార స్వభావాన్ని కలిగి ఉంటాయి.
4) పైవన్నీ

51) నల్లరేగడి నేలలు చుట్టూ విస్తరించిన నేలలు?
1) ఒండ్రు 2) జేగురు
3) ఎర్ర 4) పీఠి

52) హిమాలయ నేలలు పరిశోధన సంస్థ ఎక్కడ కలదు?
1) డెహ్రాడూన్ 2) బళ్ళారి
3) ఊటి 4) కోటా

53) చంబల్, హిమనదుల ప్రాంతాలలో అత్యధికంగా జరిగే క్రమ క్షయం?
1) అవనాళిక 2) వంక
3) పట 4) తరంగ

54) కాలిఫోర్నియాలోని అరిజోనా నేలలు ఏ నేలల రకానికి చెందినవి?
1) ఎర్ర 2) నల్లరేగడి
3) ఒండ్రు 4) జేగురు

55) ఎర్రనేలలు ఎర్రగా ఉంటానికి కారణం?
1) అల్యూమినియం ఆక్సైడ్
2) మెగ్నీషియం ఆక్సైడ్
3) ఫెర్రస్ ఆక్సైడ్ 4) కాల్షియం కార్బోనేట్స్

56) ఈ క్రింది వానిలో సరియైనది ఏది?
1) ఒండ్రు మృత్తికలు భారత్‌లో అధికంగా కలవు
2) తోట పంటలకు జేగురు నేలలు అనుకూలం
3) ఎర్రనేలలో బాక్సైట్ ఖనిజం అధికం
4) ఏదీకాదు

57) ఎక్కువగా అభివృద్ధి చెందని నేలలు అని వేటిని పిలుస్తారు?
1) ఒండ్రు 2) పీఠీ
3) క్షార 4) పర్వతీయ

58) ఈ క్రింది వానిలో సరికానిది?
1) నల్లరేగడి నేలల పరిశోధన కేంద్రం - బళ్ళారి
2) యమున అవనాళిక పరిశోధన ప్రాంతం - ఆగ్రా
3) కేంద్రీయ అటవీ నేలలు పరిశోధక సంస్థ - డెహ్రాడూన్
4) ఏదీకాదు

59) సాయిల్ సర్వే ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయబడిన సంవత్సరం?
1) 1929 2) 1954 3) 1956 4) 1938

60) పర్వతీయ నేలలో అధికంగా విస్తరించిన ఖనిజం?
1) సోడియం 2) పొటాషియం
3) ఫాస్ఫరస్ 4) కాల్షియం

61) పంజాబ్‌లో రే/కల్లార్‌గా పిలువబడుచున్న నేలలు?
1) క్షార 2) పీఠీ
3) ఎడారి 4) అటవీ

62) పప్పుధాన్యాలు, నూనెగింజలు అధికంగా ఏ నేలలో పండుతాయి?
1) ఒండ్రు 2) నల్ల
3) ఎర్ర 4) జేగురు

63) నేలలను ఎనిమిది రకాలుగా వర్గీకరించింది?
1) వోల్కర్ & లెదర్
2) సాయిల్ సర్వే ఆఫ్ ఇండియా
3) ICAR 4) పైవన్నీ

64) తీవ్రత పరంగా క్రమక్షయాలను ఆరోహణ క్రమంలో అమర్చండి?
1) పట, అవనాళిక, వంక 2) వంక, పట, అవనాళిక
3) అవనాళిక, వంక, పట 4) పట, వంక, అవనాళిక

65) 'రావెన్స్' అధికంగా ఎక్కడ విస్తరించాయి?
1) పశ్చిమ కనుమలు 2) హిమాలయ ప్రాంతాలు
3) చంబల్ నదీ ప్రాంతం 4) ఈశాన్య ప్రాంతాలు

66) ICAR ప్రధాన కార్యాలయం ఎక్కడ కలదు?
1) ఢిల్లీ 2) బెంగుళూరు
3) డెహ్రాడూన్ 4) ధన్‌బాద్

67) విస్తీర్ణం పరంగా నేలల అవరోహణ క్రమం?
1) నల్ల, ఒండ్రు, ఎర్ర, జేగురు
2) జేగురు, ఒండ్రు, నల్ల, ఎర్ర
3) ఎర్ర, నల్ల, ఒండ్రు, జేగురు
4) ఎర్ర, ఒండ్రు, నల్ల, జేగురు

## భారతదేశము - నేలలు - KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 3 | 3) 1 | 4) 2 | 5) 1 | 6) 4 | 7) 1 | 8) 1 | 9) 3 | 10) 1 | 11) 4 | 12) 1 | 13) 2 |
| 14) 3 | 15) 4 | 16) 3 | 17) 1 | 18) 2 | 19) 2 | 20) 3 | 21) 2 | 22) 2 | 23) 4 | 24) 4 | 25) 2 | 26) 2 |
| 27) 3 | 28) 1 | 29) 2 | 30) 4 | 31) 4 | 32) 3 | 33) 4 | 34) 4 | 35) 4 | 36) 3 | 37) 2 | 38) 4 | 39) 4 |
| 40) 1 | 41) 3 | 42) 4 | 43) 2 | 44) 1 | 45) 3 | 46) 3 | 47) 4 | 48) 4 | 49) 1 | 50) 2 | 51) 3 | 52) 1 |
| 53) 1 | 54) 2 | 55) 3 | 56) 2 | 57) 4 | 58) 3 | 59) 3 | 60) 3 | 61) 1 | 62) 3 | 63) 3 | 64) 4 | 65) 3 |
| 66) 1 | 67) 3 | | | | | | | | | | | |